# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్

బి.ఎస్.ఎన్.ఎల్. (రిజిష్టర్ నెం. 4906)

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్.

సర్క్యులర్ నెం.25/2025

తేది. 13-12-2025

డియర్ కామ్రేడ్స్.

"క్రిష్టమస్ పర్వదిన శుభాకాంక్షలతో"

3వ వేజ్ రివిజన్‌పై ఇంకా స్పష్టతరాలేదు. అగ్రిమెంట్ చేసుకొని రెండు నెలలు దాటినా అది మేనేజ్‌మెంట్ కమిటీకి వెళ్ళలేదు. దానికి మొదటి కారణంగా అకౌంట్స్ వింగ్ వారు కొన్ని అభ్యంతరాలు తెలిపారు. వాటికి బి.ఎస్.ఎన్.ఎల్. మేననేజ్‌మెంట్ సమాధానం ఇచ్చింది. అయినా ఇంకా మేనేజ్‌మెంట్ కమిటీకి వెళ్ళలేదు. దానికి కారణాలు తెలుపుట లేదు. ముఖ్యంగా బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ ముందు మనకిచ్చిన హామీలను వక్రీకరించి కాలయాపన చేస్తున్నారు. మరియు తమిళనాడులో జరిగిన సంఘటనపై ఎలాంటి స్పందన రాలేదు. బి.ఎస్.ఎన్.ఎల్.లో సంచార ఆధార్ తేది. 01-12-2025 నుండి పనిచేయుట లేదు. దీనిపై స్పష్టమైన సమాచారం రావడం లేదు. కావున బి.ఎస్.ఎన్.ఎల్. యొక్క రెవెన్యూ పెరుగుట లేదు. సిమ్‌కార్డులు యాక్టివేషన్ కావడం లేదు. అంతా అగమ్య గోచరంగ ఉంది. ఈ పరిస్థితులలో యూనియన్లు, అసోసియేషన్లు తేది. 26-11-2025 మరియు 09-12-2025న రెండు సమావేశాలు నిర్వహించారు. మరియు దీనిని గూర్చి సుదీర్ఘంగా చర్చలు జరిపారు. తొందరలోనే ఆందోళన కార్యక్రమం చేపట్టాలని ఆలోచనలో వున్నారు. ఇంతలో డి.ఒ.టి. సెక్రటరీ గారు మారిపోయి శ్రీ అమిత్ అగ్రవాల్ గారు నూతన సెక్రటరీగా నియమించబడ్డారు. పై పరిస్థితులను తెలియజేస్తూ సి.ఎం.డి. గారికి తేది. 09-12-2025న మరియు 12-12-2025న మెమోరాండం సమర్పించడం జరిగినది. వాటిని కమ్యూనికేషన్ మినిష్టర్ గారికి మరియు డాట్ సెక్రటరీ గారికి కూడా పంపించడం జరిగినది. ఈ పరిణామాలతో స్టాఫ్‌లో అసంతృప్తి రోజు రోజుకు పెరుగుతున్నది.

2) ఆన్‌లైన్ అటెండెన్స్‌పై పై అధికారులతో ఎంత చర్చించినా ఫలితలు రావడం లేదు. దాని వల్ల క్రింది స్థాయి ఉద్యోగులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. బి.ఎస్.ఎన్.ఎల్.లో ఎగ్జిక్యూటీవ్ వారికి సెల్‌ఫోన్ ఇవ్వడం జరిగింది. కానీ నాన్ ఎగ్జిక్యూటీలకు సెల్‌ఫోన్ ఇవ్వమంటే అధికారులు స్పందించుట లేదు. కొందరు అధికారులు గ్రూప్ "డి" వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మరియు కాకమ్మ కథలు చెబుతున్నారు. ఇది మంచి పరిణామం కాదని గ్రహించగలరు.

3) 10వ మెంబర్‌షిప్ వెరిఫికేషన్‌పై ఎలాంటి నిర్ణయం జరగలేదు. కారణం బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ అన్ని యూనియన్ల నుండి తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. అందుకు ఈ సమస్య ఇంకా కొలిక్కి రాలేదు.

4) తేది. 28-11-2025న 19 సర్కిల్స్‌లో టెలికం మెకానిక్ పరీక్ష జరుపుటకు నోటిఫికేషన్ ఇచ్చారు.

దేశం మొత్తం లోని ఖాళీలు 948 (ఒ. సి : 722, ఎస్సీ : 137, ఎస్టీ : 89) పి.డబ్ల్యూ.డి. కోటాలో 29 వేకెన్సీలు వున్నాయి. మన తెలంగాణలో 25 వేకెన్సీలు వున్నాయి (ఒ. సి : 14, ఎస్సీ : 3, ఎస్టీ : 8) ఇవి 2022-23కు సంబంధించినవి. ముఖ్యంగ ఈ ఖాళీలు హైదరాబాద్, ఆదిలాబాద్, వరంగల్, మెదక్, ఖమ్మం, నిజామాబాద్‌లలో వున్నాయి.

4)బి. తేది. 09-12-2025న జె.ఇ. పరీక్షకు నోటిఫికేషన్‌మ ఇచ్చారు. దేశం మొత్తం 18 సర్కిళ్ళలోనే ఖాళీలు వున్నాయి. మొత్తం వేకెన్సలు 658 (ఒ. సి : 439, ఎస్సీ : 143, ఎస్టీ : 76) పి.డబ్ల్యూ.డి. 45. తెలంగాణలో 2023 సం॥నికి గాను 25 వేకెన్సీలు వున్నయి అందులో (ఒ. సి : 17, ఎస్సీ : 3, ఎస్టీ : 5), 2024 సం॥నికి గాను 15 వేకెన్సీలు వున్నయి అందులో (ఒ. సి : 12, ఎస్సీ : 2, ఎస్టీ : 1), పి.డబ్ల్యూ.డి.లో మొత్తం 4.

పై పరీక్షల తేది మరియు దరఖాస్తు చేయడానికి తేదీలు తరువాత తెలియజేస్తామని కార్పోరేట్ ఆఫీస్ తెలియజేసింది.

5) 2026 సం॥కి గాను క్యాలెండర్లు ప్రింట్ చేసి, అన్ని జిల్లాలకు పంపించడం జరిగినది. వీటిని ప్రింట్ చేయించి పంపించడానికి సహకరించిన కా॥ జి.కె. హనుమంతరావు, కా॥ ప్రసన్న, కా॥ గీత, కా॥ సురేష్ మరియు కా॥ బాల్‌రాజ్ గార్లకు సర్కిల్ యూనియన్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నది.

6) ఎన్.ఎఫ్.పి.టి.ఇ./ఎన్.ఎఫ్.టి.ఇ. ఫౌండేషన్ డే ను జరిపించిన జిల్లాలకు సర్కిల్ యూనియన్ విప్లవాభినందనలు తెలియజేస్తున్నది.

7) గత ఆర్.జె.సి.ఎం. సమావేశంలో సమస్యలపై కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. వాటిల్లో ముఖ్యంగా సర్వీస్ బుక్ వెరిఫికేషన్, ఇ.పి.ఎఫ్./జి.పి.ఎఫ్.లలో వున్న ఇబ్బందులు, అవి ఏ మేరకు కార్యరూపం దాల్చినాయో సర్కిల్ యూనియన్‌కు తెలియజేయాలని జిల్లా కార్యదర్శులను కోరుచున్నాను.

**విప్లవాభివందనములతో...**

భవదీయుడు,

(కా॥ ఎ. రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి,
ఎన్.ఎఫ్.టి.ఇ.తెలంగాణ